# మిడ్‌నైట్ ఛాన్సెస్

**ప్రతిరోజూ అతన్ని గమనిస్తూనే వుంది ప్రమీల. తను బస్‌స్టాప్‌లో బస్‌కోసం ఎదురుచూడటం, అతను మోటర్ బైక్ మీద ఖచ్చితంగా అదే టైంకి వచ్చి తనవైపు చిరునవ్వు విసరటం చాన్నాళ్లుగా జరుగుతోంది. మొదట్లో అతనంటే తనకె లాంటి ఆసక్తీ వుండేది కాదు. రోజూ ఎంతోమంది మగాళ్లు తారసపడుతుంటారు. ఎవరిమట్టుకు వాళ్లు తనని తాకాలనో కొంటె చూపులు విసరాలనో, పెద్ద మొనగాడిలా ఫోజులు విసరడమో చేస్తుంటారు. తను ఎవర్నీ పట్టించుకోదు.**

బస్‌లో ఎలాగో తన పక్కకు చేరి తనను అదమటానికి ప్రయత్నిస్తుంటారు. జర్క్ వచ్చినపుడల్లా మీద దాదాపు పడిపోయినంత పని చేస్తుంటారు. తను కాస్త సీరియస్‌గా చూడగానే పక్కకు తొలగిపోతుంటారు.

కాని ఇతను మాత్రం ఆ కోవకు చెందినవాడు కాదు. తను బస్‌స్టాప్‌లో ఎదురుచూసినంత సేపు అతను బైక్ మీద కూచుని తనవంకే చూస్తుంటాడు. అనుకోకుండా తన చూపులు అతని చూపుల్ని తాకగానే చిన్నగా నవ్వుతాడు. తను మొహం తిప్పేసుకుంటుంది. మళ్లీ ఎందుకో అతని వైపు చూడాలనిపించి చూస్తుంది. సరిగ్గా అప్పుడే అతను తన చూపుల్లో చూపులు కలిపి అదే చిర్నవ్వుతో పలకరిస్తాడు. తను వెంటనే మొహం తిప్పేసుకుంటుంది. ఇలా ఎన్నిసార్లు తను అతని వైపు చూస్తే అన్నిసార్లు తనవంక చిరునవ్వుతో చూస్తాడు. తనకి అనుమానం- అతను తను అక్కడున్నంత సేపు చిరునవ్వుతో తనవంకే చూస్తూ ఉండి పోతాడని!

అంతే! అంతకుమించి ఏమీ అడ్వాన్స్ కాడు. తను బస్ ఎక్కగానే 'బై' చెపుతాడు. బస్ వెళ్లేవరకు ఆగి తర్వాత తనూ వెళ్లిపోతాడు. తను బస్ వెనక గ్లాస్ విండోద్వారా చూస్తుంది- వెళ్లిపోవటం కనిపిస్తుంది.

ప్రమీల తనలో తనే నవ్వుకుంటుంది అతని అవస్థ చూసి.

ఓరోజు బస్‌లకి స్ట్రయికు. ఆటోలు కూడా తిరగటం లేదు. ముందు ఇంటి నుంచి ఆఫీసుకు బాగానే వచ్చేసింది. అప్పుడు బస్‌లు తిరిగాయి. అకస్మాత్తుగా, ఎవరో కండక్టర్ని కొట్టాడని బస్‌లు ఆపేశారు. అదే చెప్పుకుంటుంటే తను విన్నది. గుండె గుభిల్లుమన్నది. ఎలా ఇంటికి చేరటం? ఓ పక్క ఆకాశం మేఘావృతమైంది. వర్షం వచ్చే సూచనలు కనిపించాయి. తనలో ఆందోళన మొదలయ్యింది.

సరిగ్గా అప్పుడే అతను బస్టాప్‌కి వచ్చాడు. తనని చూసి చిరునవ్వు నవ్వాడు. ఈసారి తను చూపులు తిప్పేసుకోలేదు. అతన్నే చూస్తోంది.

అతను తనకు సమీపంగా వచ్చి ''మేడమ్, ఈరోజు బస్‌లు స్ట్రయిక్! ఆటో టాక్సీలు కూడా బంద్! ఆటోడ్రైవర్ ఓ సిటీబస్ డ్రైవర్ కొట్టుకున్నారు. కండక్టర్ని కూడా కొట్టారు. దాంతో సిటీ బస్‌లు, ఆటోలు కూడా తిరగటం లేదు'' చెప్పాడు.

అదే అతను మొదటిసారిగా మాట్లాడిన వాక్యాలు. రోజూ కళ్లతో మాట్లాడేవాడు. నవ్వులతో సరిపెట్టేవాడు. ఈరోజు మాటలకెదిగాడు.

అప్పుడు కూడా మౌనంగా వుండటం మర్యాదగా వుండదనిపించి ''అలాగా!'' అన్నది ప్రమీల.

''మీరెలా వెళ్తారు మేడమ్? ఎక్కడికి వెళ్లాలి?'' అడిగాడు అతను. చెప్పాలా వద్దా అని తటపటాయించి చివరికి చెప్పింది.

''దిల్‌సుక్‌నగర్'' వెళ్లాలి.

''అరెరె చాలా దూరం వెళ్లాలి... మీ కభ్యంతరం లేకపోతే నాతో రండి. మిమ్మల్ని సేఫ్‌గా ఇంటి దగ్గర డ్రాప్ చేస్తాను.''

అతని చొరవ తనకు నచ్చలేదు. అతనెలాంటివాడో! అతన్ని నమ్మి ఎలా వెళ్లటం? పోనీ, నమ్మకుండా వుందామంటే మరో దారేది? ఆలోచనలో పడింది ప్రమీల.

''మేడమ్, నన్ను ఆకతాయిగా జమకట్టకండి. నేను కూడా ఉద్యోగం చేస్తున్నాను, బ్యాంక్‌లో. ఇన్నాళ్లుగా నన్ను చూస్తున్నారు. నేనేమైనా వెర్రిమొర్రి వేషాలు వేశానా? మీరు అందంగా వుంటారు. సింపుల్‌గా వుంటారు. మొదటిసారి చూడగానే నన్నెందుకో బాగా ఆకర్షించారు. అందుకే మిమ్మల్ని బస్ ఎక్కేలోగా ఓసారి చూసి వెళ్తుంటాము.. అంతే!'' అతని గొంతులో నిజాయితీ ధ్వనించింది.

ప్రమీల ఆడమనసు ఇంకా ఆలోచనల నుంచి తేరుకోలేదు. అతన్ని చూస్తుంటే మంచివాడిలాగనే ఉన్నాడు. ఎన్నడూ అతిగా ప్రవర్తించలేదు. జస్ట్, తను బస్టాప్‌లో వున్నంత సేపూ తనని చూసి వెళ్లిపోతుంటాడు. తనని ఆరాధించే చూపులతో చూస్తా

# నేను నీదాన్ని

బొమ్మిడి
అచ్చారావు






డు. తనకది గర్వకారణమేగా!,

ఆమె తటపటాయించటం చూసి మళ్లీ అతనే చెప్పాడు. ''ఇదిగో నా ఐడెంటిటీ కార్డు. దీంట్లో నా ఫోన్ నెంబరు, నాపేరు, నేను పనిచేసే బ్యాంక్ పేరు, నా చిరునామా వున్నాయి చూడండి'' అంటూ విజిటింగ్ కార్డు సైజులో వున్న ఐడెంటిటీ కార్డ్ అందించాడు.

అతను చెప్పింది నిజమే! పేరు అమరేంద్ర... మంచిపేరు! అతనుండేది మలక్‌పేటలో. అతన్ని అనుమానించటంలో అర్థం లేదు.

మౌనంగా వచ్చి మోటర్ బైక్ వెనుక సీటుమీద కూచుంది. అమరేంద్ర ఆనందం చెప్పనలవికాదు. ప్రపంచంలోకెల్లా తనంతటి అదృష్టవంతుడు మరొకడుండడని అనిపించింది.

''థాంక్యూ మేడమ్! నన్ను నమ్మి నా వెంట వస్తున్నందుకు కృతజ్ఞుడ్ని. మిమ్మల్ని డ్రాప్ చేసే అదృష్టం నాకు కలిగినందుకు సంతోషిస్తున్నాను'' అంటూ బైక్ స్టార్ట్ చేసి ముందుకు దూకించాడు అమరేంద్ర.

అలా ప్రారంభమైన పరిచయం దిన దిన ప్రవర్ధమానమై సాయంకాలాలు పార్కుల్లోను, పబ్లిక్ గార్డెన్స్‌లోను కాసేపు కూచుని కబుర్లు చెప్పుకునే దాకా వచ్చింది. తర్వాత ఆ పరిచయం స్నేహమై, స్నేహం ప్రేమగా మారటానికి ఎన్నాళ్లో పట్టలేదు.

ఆ సాయంత్రం ఇద్దరూ సుదర్శన్ థియేటర్లో పిక్చర్ చూసేవరకు వచ్చింది వారి ప్రేమ. మధ్య మధ్య అనుకోకుండా అతని చేయి ఆమె భుజం మీద పడటం జరిగింది. ఆమె సున్నితంగా చేతిని తొలగించింది. ఈసారి ఆమె ఒడిలో వేశాడు చెయ్యి. అది కూడా సున్నితంగా తోసేసింది. ఇంకోసారి ఆమె వీపు మీద పడింది చేయి. పడటం సున్నితంగా వున్న అవయవ సంపద మీద పడిందేమో ఆమెకు లోపల ఝల్లుమంది. పులకింతలు కలిగాయి. ఈసారి చేతిని తీసెయ్యలేదు. అతను మరింత ఎడ్వాన్స్ అయ్యాడు. మెల్లగా ఆమెలో కోరికను రగిలించాడు.

ప్రమీల ముఖం మీద ముఖం పెట్టి ఆమె పెదాల్ని అందుకోబోయాడు. ఆమె అతని ముఖాన్ని మెల్లగా తోసేసింది. ''ఇది పబ్లిక్ ప్లేస్... ఎవరైనా చూస్తే బావుండదు...'' అన్నది గుసగుసగా.

> **''జస్ట్... పది నిమిషాలు. వెళ్లిపోదాం... అంటూ ఆమెను పొదవి పట్టుకుని ఆమె ముఖాన్ని చేతుల్లోకి తీసుకుని ఆమె పెదాల మీద గాఢంగా ముద్దు పెట్టుకున్నాడు అమరేంద్ర.''**

అమరేంద్రకు అంబారీ ఏనుగు నెక్కినంత సంబరమైపోయింది. ఆమెను ముద్దుపెట్టుకోవాలనే కోరిక రగిలింది. అయితే అది సినిమా థియేటర్ కాకపోయివుంటే తన ముద్దు ముచ్చట్లను కాదనేది కాదు. ఆ తర్వాత ఇద్దరి దృష్టి తెరమీద లేదు. ఎలాగో సినిమా అయ్యేవరకు ఓపిక పట్టాడు అమరేంద్ర.

సినిమా పూర్తయ్యేసరికి ప్రమీల మనసంతా డిస్టర్బ్ అయిపోయింది. ఏదో కొత్త అనుభవం కోసం మనసు ఆరాటపడటం మొదలెట్టింది.

అందుకే అమరేంద్ర ఆమెను మోటార్ బైక్ మీద తీసుకెళ్తుంటే ఎక్కడికి, ఎందుకు అనే ప్రశ్నలు వేయకుండా మౌనంగా వుండిపోయింది.

మోటార్ బైక్ ఒకపెద్ద హోటల్ ముందాగగానే ఉలిక్కి పడిందామె.

''ఏమిటిది? ఇక్కడికెందుకు తీసుకువచ్చావు?'' అని అడిగింది అయోమయంగా.

''ఇలాగే ఇంటికి వెళ్తే మీ వాళ్లకు అనుమానం రాదా? జుట్టు చెదిరిపోయింది. దుస్తులు నలిగాయి. కాస్త ఫ్రెష్‌గా అయింతర్వాత వెళ్లిపోవచ్చు'' అన్నాడు అమరేంద్ర.

ఆమె చాలాసేపు అంగీకరించలేదు. అనాదిగా వస్తున్న సాంప్రదాయం, కట్టుబాట్లు, పవిత్రత ఆమె నరనరాన, రక్తంలోను మిళితమైపోయి వున్నాయి. స్త్రీ సహజమైన బిడియం, మొహమాటం, పిరికితనం ఆమెను అడుగు ముందుకు వెయ్యనివ్వటం లేదు.

''ఇలా నిలబడిపోతే చూసేవాళ్లకు బావుండదు. లోపలికి పద'' అని అమరేంద్ర తొందరపెడుతుంటే విధిలేక అతన్ని అనుసరించింది.

ముందుగానే బుక్ చేశాడేమో, సరాసరి హోటల్లోని ఓ రూమ్‌లోకి తీసుకెళ్లాడు అమరేంద్ర. బిడియంగా, భయంగా, బెరుగ్గా అతన్ని అనుసరించింది ప్రమీల.

''ఏంటి అమర్, ఎవరైనా చూస్తే ఏమైనా వుందా? అసలే తొమ్మిది దాటింది. మా ఇంట్లో ఇప్పటికే నేను ఆలస్యంగా వస్తున్నందుకు ఆరా తీసున్నారు. నీ బలవంతం మీద మొదటిసారిగా ఫస్ట్ షో సినిమాకొచ్చాను. అసలే ఇంట్లో ఏమంటారోనని భయపడి చస్తుంటే ఈ హోటల్‌కి లాక్కొచ్చావు. నీ మీది ప్రేమతో నీ మాటకెదురు చెప్పలేకపోతున్నాను'' ప్రమీల గొంతు వణికింది.

''జస్ట్... పది నిమిషాలు. వెళ్లిపోదాం...'' అంటూ ఆమెను పొదవి పట్టుకుని ఆమె ముఖాన్ని చేతుల్లోకి తీసుకుని ఆమె పెదాల మీద గాఢంగా ముద్దు పెట్టుకున్నాడు అమరేంద్ర.

ప్రమీల గుండె ఝల్లుమన్నది. నరాలు జివ్వున లాగాయి. అంతక్రితం సినిమా థియేటర్లో పొందిన అనుభూతి పునరావృతమై ఆమె శరీరమంతా తీయటి బాధతో మూలిగింది. సినిమాలో చూసిన శృంగార దృశ్యాలు కళ్లముందు మెదిలాయి.

ఆమె పరవశించి తేరుకునే సరికి అమరేంద్ర చాలా అడ్వాన్స్ అయిపోయాడు. ఆమె శరీరం మీది నుంచి ఒక్కో ఆచ్ఛాదన మంచం పక్కన పోగులా పడిపోయాయి. అతని శరీరమే ఆమెకు ఆచ్ఛాదనంగా మారిన వేళ ఆమె వివేకం వెన్ను తట్టినా, శరీరం

ఆమె మాట వినక మొరాయించింది. అతని ప్రేమలో మైనంలా కరిగిపోయి రెండు చేతులతోను అతన్ని బలంగా పట్టుకుని తనవైపు ఆర్తిగా అదుముకున్నది.

అయిదు నిమిషాల తర్వాత ప్రమీల ''అమర్, నన్ను అన్యాయం చెయ్యవు కదూ!... నీమాట కాదనలేక నీ కోరికను తిరస్కరించలేక నా సర్వస్వం నీ కర్పించాను. త్వరలోనే మా ఇంటికొచ్చి మా పెద్దవాళ్లతో మాట్లాడి నన్ను శాశ్వతంగా నీదాన్ని చేసుకో!...'' అన్నది బేలగా.

''ఛ, ఎందుకలా కన్నీరు కారుస్తావు?... నా మీద నమ్మకం లేదా?... రేపే నేనొచ్చి మీ వాళ్లతో మాట్లాడుతాను'' అన్నాడు అమరేంద్ర.

ooo

**అం**తే! ఆ 'రేపు' అనేది మళ్లీ రాలేదు, అమరేంద్రా రాలేదు. నెలరోజులు దాటిపోయింది అతన్ని చూసి. అతను పనిచేస్తున్న బ్యాంక్‌కి వెళదామని నిర్ణయించుకుంది.

సరిగ్గా అప్పుడే పరిమళ ఆనందంగా లోనికొచ్చింది. ''ఏయ్, ప్రమీ... నా పెళ్లి కుదిరిందే!'' అన్నది ప్రమీలతో.

ప్రమీల స్నేహితురాలి వంక నవ్వుతూ చూసి, ''ఎవరే ఆ అదృష్టవంతుడు!?'' అన్నది.

''నువ్వే చూడు...'' ఓ ఫోటో అందించింది పరిమళ.

ఫోటోను చూస్తూనే అదిరిపడింది ప్రమీల.

''ఇతనా?... పెళ్లి కుదిరిపోయిందా?'' అప్రయత్నంగా నిట్టూర్పు వెలువడింది ప్రమీల గొంతులో నుండి.

పరిమళ ఆశ్చర్యంగా చూసింది ప్రమీల వైపు.

''అంటే ఇతను నీకు ముందే తెలుసా?''

ప్రమీల సమాధానం చెప్పలేదు.

పరిమళ- సమాధానం చెప్పేవరకు ప్రమీలను వదల్లేదు.


జరిగినదంతా చెప్పింది ప్రమీల.

పరిమళ ''ఎంత మోసం!'' అన్నది అప్రయత్నంగా.

ooo

''**ఏ**మిటండీ బావగారూ, అమ్మాయి ముఖం ఎవరూ చూడకూడదా? మల్లెపూల దండలతో అందమైన వదనారవిందాన్ని దాచేశారు?'' హాస్యమాడాడు అమరేంద్ర తండ్రి.

పరిమళ తండ్రి నవ్వి, ''పెళ్లయ్యేవరకు అమ్మాయి వదనాన్ని అల్లుడుగారు వీక్షించకూడదు. ఇది మా ఇంటి ఆచారం'' అన్నాడు.




''మరి ఇలాంటి ఆచారం హిందూ వివాహాల్లో ఎక్కడా వున్నట్టు నేను వినలేదే! అందునా మనవాళ్ల ఇళ్లల్లో...'' ఆశ్చర్యంగా అన్నాడు అమరేంద్ర తండ్రి.

మాంగల్యధారణ జరిగిపోయింది.

''ఇప్పుడైనా అమ్మాయి ముఖాన్ని పెళ్లి పెద్దలకు చూపిస్తారా బావగారూ!...'' అమరేంద్ర తండ్రి అడిగాడు.

''తప్పకుండా! అమ్మా, ప్రమీలా, నిన్ను పెళ్లి కొడుకు బంధువులందరు చూడాలని తహతహలాడుతున్నారు.... తల పైకెత్తమ్మా!'' పరిమళ తండ్రి లాలనగా చెప్పాడు.

అంతవరకు ముఖాన్ని కప్పివున్న మల్లెల మాలల్ని తొలగించింది ప్రమీల.

అమరేంద్రతో బాటు అతని తల్లిదండ్రులు, అతని తరపు బంధువులు ఆశ్చర్యంతో అవాక్కయ్యారు.

''అన్యాయం! మోసం'' అరిచాడు అమరేంద్ర తండ్రి.

''ఎవరిది మోసం? ఎవరు ఎవరికి అన్యాయం చేయబోయారు?'' ప్రమీల అన్న రాజేష్ ముందుకొచ్చి నిల్చున్నాడు.

''మీ అబ్బాయి అమరేంద్ర మా చెల్లెల్ని పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఆమెతో సరదాలు తీర్చుకుని, ఆమెకు ముఖం చాటేసి ఏం ఎరగనట్టు పరిమళతో పెళ్లి చూపులకు సిద్ధమయ్యాడు. పరిమళ పెళ్లి కుదిరిందన్న విషయం తెలిసింతర్వాత గాని మా చెల్లెలు అసలు విషయాన్ని మాకు చెప్పలేదు. వెంటనే పరిమళ తండ్రిగారితో జరిగిన నిజాల్ని తెలియచేశాం. ఆయన పెద్ద మనసుతో మాకు జరిగిన అన్యాయానికి స్పందించి ఈ నాటకం ఆడటానికి మనస్ఫూర్తిగా ఒప్పుకున్నారు. ఆయన మాకిచ్చిన సహాయసహకారాలతోనే పరిమళ స్థానంలో ప్రమీలను పెళ్లిపీటల మీద కూచోబెట్టి అమరేంద్ర చేత తాళి కట్టించగలిగాం... ఆచారం పేరుతో ఆయన మిమ్మల్ని నమ్మించి మా చెల్లెలి పెళ్లి జరిపించారు... ఇప్పుడు చెప్పండి, ఎవరిది అన్యాయమో, ఎవరిది మోసమో!...'' రాజేష్ కంఠం పెళ్లి మండపంలో ప్రతిధ్వనించింది.

అమరేంద్ర తండ్రి కొడుకువంక కోపంగా చూసి, ''ఏరా అతను చెప్పేదంతా నిజమేనా?'' అని గర్జించాడు.

అమరేంద్ర అందరివైపు చూశాడు. ప్రమీల వంక చూశాడు. ఆమె కళ్లల్లోని ప్రేమానురాగాల్ని చూశాడు. ఆమెను వంచించబోయినందుకు పశ్చాత్తాపంతో రగిలిపోయాడు.

తర్వాత పెళ్లిపెద్దల వైపు తిరిగి, ''పరిమళ నాన్నగారు నా కళ్లు తెరిపించారు. ప్రమీలను మనస్ఫూర్తిగా నా భార్యగా స్వీకరిస్తున్నాను. నన్ను క్షమించండి!'' అన్నాడు అమరేంద్ర.